
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 21 జనవరి 2023





తొక్కిసలాట ప్రాంతంలో జడ్జి పరిశీలన



పరిశీలిస్తున్న జడ్జి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరులో డిసెంబర్ 28న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా తొక్కిసలాటలో 8మంది చనిపోయిన సభా ప్రాంతాన్ని ఏకసభ్య కమిషన్ విశ్రాంత జడ్జి శేషశయనా రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు సభకు ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్ల కోసం జనరేటర్ ఎక్కడ పెట్టారు అని జడ్జి అధికారులను అడగగా సమాధానం చెప్పలేక పోయారు. అనంతరం రోడ్లు భవనాల అతిథి గృహంలో జడ్జి జరిగిన ఘటనపై విచారణ ప్రారంభించారు. బాధితులకు పరిహారం ఎంత అందిందని అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి వెంట ఎస్పీ విజయారావు, జెసి కూర్మానాథ్, సబ్ కలెక్టర్ శోభిక, డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐ వెంకటరావు, కమిషనర్ ఎస్ మనోహర్, తహశీల్దార్ డి.సీతారామయ్యలు ఉన్నారు.

ప్రజాస్వామ్యం..అపహాస్యం..!

- ఎంఎల్ఎను టార్గెట్ చేసిన వైసిపి
- 'ఆనం'కు సెక్యూర్టీ తగ్గింపు
- ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవద్దని ఆదేశం
- జిల్లా అధికారులకు తలనొప్పి

ప్రజా స్వామ్యం అపహాస్యం అవుతోంది. శాసన సభ్యులుగా ఎన్నికైన వ్యక్తికి కొన్ని అధికారాలు, హక్కులుంటాయి. వాటిని పక్కనపెట్టి నేరుగా ఆ ఎంఎల్ఎపై వైసిపి అధిష్టానం కక్ష కట్టింది. ప్రభుత్వ పార్టీ విధానాలను ప్రశ్నిస్తోన్న వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిని దెబ్బకొట్ట డానికి వైసిపి అధిష్టానం పక్కా వ్యూహం పన్నింది. ఇటీవల సెక్యూరిటీని తగ్గించిన ప్రభుత్వం, తాజా ప్రభుత్వ కార్యక్రమాలకు ఎం ఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డిని ఆహ్వానించొద్దని, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి గుర్తింపు ఇవ్వాలని మౌలికమైన ఆదేశాలు ఇచ్చి నట్లు తెలిసింది. సిపిఒ జిల్లా లోని ఎంపిడిఒలకు గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంఎల్ ఎను పిలవద్దని చెప్పినట్లు సమా చారం. ఇప్పటికే ఆనం విజయ కుమార్‌రెడ్డిని పిలిచి తనతోనే ఉండాలని చెప్పిన ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి తాజాగా ఆనం రామ రానాయణరెడ్డిని ఇబ్బం దులకు గురిచేయడానికి సిద్ధమ య్యారు. దీంతో ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఇంట్లోనే ఉంటున్నారు.



ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సీనియర్ రాజకీయనేత వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిపై వైసిపి అధిష్టానం కక్ష కట్టింది. పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించే నేతను పార్టీలోని కొందరు నేతలు టార్గెట్ చేశారనే విమర్శలున్నాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవహార శైలీ ఉంది. ఆనం రామనారాయణరెడ్డి వైసిపిలో ఉన్నప్పటికీ ప్రభుత్వంలోని మంత్రులు, కొందరు నేతల ప్రవర్తన, ప్రభుత్వ విధానాలను ఆయన తొలి నుంచి తన సన్నిహితుల వద్ద చెప్పివాపోతున్నారు. ఎందరో రాజకీయనేతలను చూశానని, ఇలాంటి పరిస్థితులు చూడలేదని ఆవేదన వ్యక్తం చేసిన రోజులున్నాయి. ఇటీవల ప్రభుత్వం, పార్టీ కార్యక్రమాల పట్ల ఆయన బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఇంకా ఏడాదిన్నర పదవీ కాలం ఉన్నా ఇప్పుడు ఎందుకుపార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే ప్రశ్న వస్తుంది. ప్రజల్లో పార్టీ దిగజారిపోతుందని, ఇది మరింత పతనమవుతుందని ఆయన అనేకసార్లు చెప్పినట్లు తెలిసింది. తాజాగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమంలో పాల్గొంటూనే నిశితంగా విమర్శలు చేస్తున్నారు. ఆత్మకూరు నుంచి గత ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గం వెళ్లారు.అక్కడ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంపిపిలు, సర్పంచ్‌లు అందరూ ఆయనతోనే ఉన్నారు. జిల్లాలో ఇద్దరు నేతలు పార్టీపైనా, ప్రభుత్వ విధానాలపైనా విమర్శలు చేశారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి అందులో ఉన్నారు. కోటంరెడ్డిని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా పిలిపించుకొని మాట్లాడారు. ఆనం రామనారాయణ రెడ్డిని మాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడు ఆయనను టార్గెట్ చేసేలా ప్రభుత్వం పార్టీచర్యలు మొదలయ్యాయి. టిడిపి ప్రభుత్వంలో 2ప్లస్ 2 సెక్యూరిటీ ఇచ్చారు. నక్సల్ ఏరియా, రెడ్ శ్యాండిల్ స్మగ్లర్స్ ఉన్నారని, ఐఎస్ డబ్ల్యు సమీక్ష సమావేశంలో గుర్తించి ఆయనకు ప్రభుత్వం సెక్యూరిటీ పెంచింది. ఇప్పుడు ఒక్కసారిగా ఎంఎల్ఎ లకు ఇచ్చే 1 ప్లస్ 1 సెక్యూరిటీని మాత్రం కొనసాగిస్తున్నారు. కావాలనే పార్టీ పెద్దల ఆదేశాలతో ఇలా చేశారనే విమర్శలు వస్తున్నాయి. పార్టీ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అప్పగించి పార్టీ వ్యవహారాలు ఆయనతో నడపిస్తున్నారు. అంతా తానై ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. వెంకటగిరి వైసిపిలో రెండు గ్రూపులు నేతలు, కార్యకర్తలు విడిపోయారు. ఎవరు ఎటు ఉన్నారో తెలియని పరిస్థితులున్నాయి. మారుతోన్న పరిస్థితుల నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి సోదరులు ఆనం విజయకుమార్‌రెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో భేటీ అయ్యారు. తాజా పరిస్థితులు గురించి మాట్లాడినట్లు తెలిసింది. ఒక వేళ ఆనం పై వైసిపి చర్యలు తీసుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందనే విషయం పై ఆసక్తి నెలకొంది. ఏం జరుగుతుందో చూడాలి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి ఇంట్లోనే ఉంటున్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంఎల్ఎను పిలవద్దు అధికారుల మౌలిక ఆదేశాలు

వెంకటగిరి నియోజకవర్గంలో జరిగే గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం, ఏ ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిని ఆహ్వానించొద్దని వైసిపి సెంట్రల్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. గడప గడపకు కార్యక్రమ నిర్వాహణ కోసం నియోజకవర్గంలో ఇన్‌ఛార్జ్‌లున్నారు. ఎంఎల్ఎ వద్ద ఒక బాధ్యుడు ఉన్నారు. ఆయనకు గడప గడపకు రావద్దని చెప్పినట్లు తెలిసింది. సిపిఒ వెంకటగిరి నియోజకవర్గంలోని ఎంపిడిఒలకు ఫోన్‌చేసి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిని ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించొద్దని, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని పిలవాలని చెప్పినట్లు ఆనం అనుచరులు చెబుతున్నారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించాలని ఆదేశాలిచ్చినట్లు సమాచారం. నియోజకవర్గంలో ఎంపిపిలందరూ ఆనం అనుచరులుగా ఉన్నారని, ఎంపిపిలను పిలిస్తే వారు ఎంఎల్ఎను ఆహ్వానిస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో జిల్లా అధికారులకు తలనొప్పిగా మారింది. అక్కడక్కడా ఆనం, నేదురుమల్లి గ్రూపుల మధ్య వివాదం జరుగుతోంది. వైసిపి అధిష్టానం కక్ష కట్టి ఇలాంటి చర్యలకు దిగుతున్నా ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి మౌనంగా ఉంటున్నారు.. సమయం వచ్చినప్పుడు మాట్లాడుతానని, తొందర పడాల్సిన అవసరం లేదని తన అనుచరుల వద్ద ఆనం మాటాడినట్లు తెలిసింది. త్వరలో ఆనం రామనారాయణరెడ్డి మీడియా ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



మాట్లాడుతున్న ఎస్‌పి విజయారావు

పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి నిర్వహించబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు సర్వం సిద్ధం చేశామని ఎస్‌పి సిహెచ్ విజయరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నిబంధనలపై అధికారులు ఇప్పటికే పలు సూచనలు చేశామన్నారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేసేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. జిల్లా మొత్తంగా 52 కేంద్రాల్లో జరిగే పరీక్షకు 20,952 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. నగరంలో 44, కావలిలో 8 మొత్తం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ స్థాయి అధికారిని నియమించి, 10 రూట్ మొబైల్స్ నకు సిఐ స్థాయి అధికారిని కేటాయించి, అడిషనల్ ఎస్‌పి స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్ లు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. 22 న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభానికి గంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం వద్దకు చేర్చేందుకు ఆర్‌టిసి ద్వారా ప్రత్యేకంగా 50 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకురావాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఇతర వస్తువులు అనుమతించబోమన్నారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించాలని, అందుకు అనుకూలంగా అసెంబ్లీలో ఆర్డినెన్స్ తీసుకురావాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ, జిల్లాలోని దళిత, బహుజన గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నేలపాటి రఘురామయ్య అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పందిటి సుబ్బయ్య, జిల్లా గిరిజన సంఘం నాయకులు కేసి పెంచలయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు నాగయ్య, డిహెచ్‌పిఎస్ నాయకులు నాగేంద్ర లు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి మళ్లించి సబ్ చట్టాన్ని నీరు కారుస్తుందన్నారు. సబ్ ప్లాన్ నిధులను అందరికీ వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన నవరత్నాలకు సబ్సిడీ బియ్యం పథకానికి ఉపాధి హామీ వైఎస్ఆర్ బీమా పథకాలకు పక్కదారి మళ్లించడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలను కెవిపిఎస్ దళిత సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. మరోపక్క సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ,ఎస్టీలకు ప్రయోజనం చేకూర్చే 27 పథకాలకు నామమాత్రపు కేటాయింపులతోనూ, ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడం వల్ల ఆయా కార్పొరేషన్లు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. శాశ్వత ఉపాధిని కల్పించే భూమి కొనుగోలు పథకం చిన్న పరిశ్రమల స్థాపనకు రుణాలు వెహికల్ లోన్లు, అంబేద్కర్ విదేశీ విద్య, వ్యవసాయ బోర్లు ఇచ్చి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని చట్టం చెబుతుందన్నారు. అందుకు విరుద్ధంగా ఈ నిధులను ప్రభుత్వ పథకాలకు మళ్లించడం దారుణమన్నారు. ఈనెల 23వ తేదీకి ముగుస్తున్న సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా పకడ్బందీగా అమలు చేసి రాష్ట్ర అసెంబ్లీలో వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దళిత ఎంఎల్ఎలు, ఎంపిలు స్పందించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అట్రాసిటీస్ కమిటీ మెంబర్ శేషం సుదర్శన, పచ్చ. మధు, దళిత నాయకులు పారిచర్ల శ్రీనివాసులు, ఉయ్యాల దశరథ రామయ్య, డక్కా రమణయ్య, కె.పిచ్చయ్య, పి విజయకుమార్, వాదనాల వెంకటరమణ, కిన్నెర కుమార్, బత్తల క్రిష్ణయ్య, పల్లం వెంకయ్య, డి విజయ్ కుమార్, జగన్నాటి మహేష్, ఎం శ్రీనివాసులు, వై సుధాకర్, ఆర్వి రావు, కె.వేణుగోపాలరావు, పి నరసయ్య, పల్లం వెంకయ్య, బి పాపయ్య, కాటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి 'ఆలూరి'

చిరు ధాన్యాల సాగు దిశగా దృష్టి సారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలని జిల్లాలోని రైతులు చిరుధాన్యాల పంటలను సాగు చేసే దిశగా దష్టి సారించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబుతో కలిసి జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్ల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కొర్రలు, సామలు, అరికలు వంటి చిరుధాన్యాలలో ఎంతో పోషక విలువలు, పీచు పదార్థాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల వలన కలిగే లాభాలను గుర్తించి వాటిని వినియోగంలోకి తీసుకొని వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతే కాకుండా రైతులు కూడా వరి పంటకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను విరివిగా పండించేందుకు ముందుకు రావాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, మత్స్య, పశుసంవర్తక శాఖల జేడీలు నాగేశ్వరావు, బి.మహేశ్వరుడు, ఎల్డీఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, రవి సింగ్, పీడి శ్రీనివాసులు, పలువురు వ్యవసాయ సలహా మండలి సభ్యులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులపై అక్రమ కేసులు

ప్రజాశక్తి-గుడ్లూరు: సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, జిల్లా డివిజన్ కమిటీ నాయకులు జి.వెంకటేశ్వర్లు, జివిబి కుమార్ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలపై గుడ్లూరు పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నాయకులు మద్దిశెట్టి జాలయ్య శుక్రవారం తెలిపారు. పోలీసులు సిపిఎం నాయకులు, కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మండల సిపిఎం కమిటీ సభ్యులు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. 17-11-2021లో గుడ్లూరులో అమరావతి రాజధాని జేఏసీ కమిటీ సభ్యులు చేపట్టిన పాదయాత్రకి స్థానిక సిపిఎం నాయకులు, కార్యకర్తలు సంఘీభావం పలికి వారితో వచ్చిన బివి రాఘవులుకి స్వాగతం పలికినందున 2021 లో జరిగిన ఈ సంఘటన పురస్కరించుకుని 2023 జనవరి 19న సిపిఎం వారిపై అక్రమ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని సిపిఎం కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. పాదయాత్ర సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో వాహన రాకపోకలకు అంతరాయం కలిగించినట్లు దీనికి సంబంధించి టీ స్టాల్, కూల్ డ్రింక్ షాప్ నిర్వాహకులు ఫిర్యాదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఫ్లైఓవర్ నిర్మించాలి:సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని జాతీయరహదారికి సమీపంలోని చింతారెడ్డిపాళెం సెంటర్‌లో అండర్ పాస్(ఫ్లై ఓవర్) నిర్మించాలని ఆ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని హైవే అథారిటీ కార్యాలయంలో పీడీని సిపిఎం నాయకులు కలిసి సమస్యను వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం శాఖ నాయకులు ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్క్ నుంచి హైవే చింతారెడ్డిపాలెం సెంటర్లో నుంచి ప్రతి నిత్యం వైద్య చికిత్సల నిమిత్తం వైద్యశాలలకు, వైద్య విద్యనభ్యసించేందుకు, కళాశాలలు వెళ్లేందుకు అనేక మంది విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు ఫ్లైఓవర్ పనులు మొదలు పెట్టాలని జిల్లా హైవే అథారిటీ పిడిని కోరారు. సమస్యపై స్పందించిన హైవే అథారిటి పిడి మాట్లాడుతూ విజయవాడ హైవే అథారిటి ఆర్ఓ దృష్టికి తీసుకెళ్లే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కాకాణిని విమర్శించడం సరికాదు


ప్రజాశక్తి-పొదలకూరు: జిల్లాలోని రాజకీయ నాయకుల్లో అవినీతి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిలుస్తాడని కాకాణిని విమర్శించే స్థాయి లేదని వైసిపి మండల నేతలు విమర్శించారు. కనుపూరు కాలువలో 30 కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని గురువారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించిన నేపథ్యంలో శుక్రవారం వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాయకుల్లోనూ,ప్రస్తుత రాజకీయ నాయకుల్లోనూ అవినీతిలో సోమిరెడ్డితో పోటీపడే వారు ఎవరూ లేరని పేర్కొన్నారు. సురాయపాలెం సమీపంలోని కనుపూరు కాలువ వద్ద కాలువ పనుల్లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారని పేర్కొనడం నీతి మాలిన చర్య అని ప్రజలందరికీ తెలుసన్నారు. సోమిరెడ్డి విమర్శలు దొంగే దొంగ అన్న సామెతగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, కె.బ్రహ్మయ్య, బి.సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: సైడు కాలువలు తీయించాలని పోకూరు గ్రామ ఎస్‌సి కాలనీ ప్రజలు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఆ గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఎంఎల్ఎ, అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు బృందాలుగా వెళ్లారు.ఎస్‌సి కాలనీలో సైడు కాలువలు లేకపోవడంతో మురుగునీరు బయటకు వెళ్లడం లేదన్నారు. కోనేటి అంకమ్మ ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు రాలేదని చెప్పారు. పర్రె నిరీక్షణ రైతుభరోసా సొమ్ము పడటం లేదన్నారు. వీరవెంకట సాయిమణిదీప్‌కు అమ్మఒడి రావడం లేదని ఎంఎల్ఎ దృష్టికి తెచ్చారు. ఎండ్లూరి కొండయ్య వాహనమిత్ర పడటం లేదని తెలిపారు. ఎండ్లూరి ఆనందరావుకు కరెంటు బిల్లు ఎక్కువగా వస్తుందని, వాహనమిత్ర నిలిపేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరు బాగాలేదని మండిపడ్డారు. తన సమస్యపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఎంఎల్ఎకు విన్నవించారు. గురిజాల ఓసూరయ్యకు విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తుందన్నారు. గాంధీ అనే వ్యక్తి చెత్త వాహనాలు తమ ఇళ్ల వద్దకు రావడం లేదని, పొలం పాస్‌పుస్తకాలు ఆన్‌లైన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామ సచివాలయం పర్యటనలో భాగంగా ప్రభుత్వం కేటాయిస్తున్న రూ.20 లక్షలతో పాటు, మరో పది లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు, ఆ నిధులతో అవసరమైన పనులు చేయించాలని మహీధర్‌రెడ్డి సర్పంచ్‌కు సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఎంపిపి, జెడ్‌పిటిసి బృందం పర్యటించి ప్రభుత్వం అందజేసిన లబ్ధికి సంబంధించిన పత్రాలను అందించి, ఆయా వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్రె కనకరత్నం, ఉపసర్పంచ్ ఉన్నం శరత్, ఎంపిటిసి నూకతోటి విజయలక్ష్మి, ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, వైసిపి నాయకులు పర్రె జగదీష్, వడ్లమూడి వెంకట సుబ్బారావు, అప్పనబోయిన రామయ్య, గురిజాల యేహెూను, లింగాబత్తిన మాల్యాద్రి, నవులూరి శ్రీనివాసులు, నూకతోటి వీరనారాయణ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి రమేష్‌బాబు, పర్రె అంకయ్య, ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, సర్పంచ్ ఇరపని సతీష్, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, తహశీల్దార్ కెవిబిటి సుందరమ్మ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట



జనార్ధన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నాదెండ్ల వెంకట సుబ్బారావు, షేక్ సలాం, రవిచంద్ర, షేక్ ఫిరోజ్, సవిడిబోయిన వెంకటకష్ణ, ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

చెక్కులు అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు : గత నెల 28న కందుకూరులో జరిగిన చంద్రబాబు నాయుడు రోడ్ షోలో తొక్కిసలాట చేసుకున్న ఘటనలో గాయపడిన గుడ్లూరు మండలంలోని నలుగురికి ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం మంజూరైన 50 వేల రూపాయలు చెక్కులను గురువారం గుడ్లూరు ఇన్‌ఛార్జి ఎఫ్ఎసి. జి. రమేష్ అందించారు. మండలంలోని దప్పలంపాడుకు చెందిన చెరుకూరి మాల్యాద్రి రూ.50,వేలు, మొచేర్లకు చెందిన గోచిపాతల రమేష్‌కు రూ.50,వేలు, తెట్టుకు చెందిన ఎస్.కె మనసూర్ రూ.50,వేలు, గుండ్ల పాలెంకు చెందిన మద్దులూరి రాఘవమ్మకు 50వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఈ మేరకు రెవెన్యూ సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.అంజయ్య, రీ-సర్వే డిటి. కె.బ్రహ్మయ్య పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యాసంస్థల యాజమాన్యాల బస్సు డ్రైవర్లకు, సూపర్‌వైజర్లకు, హెల్పర్స్‌కు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సును శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ, స్కూల్ బస్సు డ్రైవర్స్ ను ఉద్దేశించి రహదారి భద్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. స్కూల్ బస్సులు సంబంధించిన సరిఅయిన ధ్రువపత్రాలతో పాటు స్కూల్ బస్సు నడుపు డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సిహెచ్ రామకష్ణారావు, కళాశాల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులచే ట్రాఫిక్ నిబంధనలను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సేవ్ ది చిల్డ్రన్ సిఎఫ్‌వి. పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో సేవ్ ది చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యాన సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను శ్రద్ధగా బడికి పంపాలని సూచించారు.

వైసిపిది తప్పుడు ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: గత నెల 28వ తేదీ చంద్రబాబు నాయుడు రోడ్డు షో సందర్భంగా చనిపోయిన కుటుంబాలకు ఇచ్చిన పరిహారం చెక్కులు బౌన్స్ అయ్యాయని వైసిపితో పాటు కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి ఎస్సీ సెల్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో గోచిపాత్రల మోషే మాట్లాడుతూ 8 మంది టీడీపీ కుటుంబ సభ్యులు చనిపోయిన బాధలో ఉన్న తాము ఆ కుటుంబాలను ఎలా ఆదుకోవాలనే విషయంలో జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబానికీ రూ.15 లక్షల చెక్కులు అందించారు. వారితో పాటు మరికొందరు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చి ఇవ్వడం జరిగిందన్నారు. మృతి చెందిన కుటుంబాలకు అందించిన చెక్కులు చెల్లలేదని వైసిపితో పాటు ఒకటి, రెండు పత్రికలు తప్పుడు ప్రచారానికి తెరతీశాయని చెప్పారు. ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించిన లక్ష రూపాయలు ఇవ్వలేదని కొండమనసు పాలెంకు చెందిన యానాది కుమారుడు చెప్పిన విషయాన్ని విలేకరులు అడగ్గా 29వ తేదీనే నాగేశ్వరరావు ప్రకటించిన దానిలో 50వేల రూపాయలు మట్టి ఖర్చుల కింద ఇవ్వడం జరిగిందన్నారు. 8 కుటుంబాలకు 8 మంది నాయకులను ఇన్‌చార్జిగా నియమించి వారి ద్వారా పంపించారన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, పులి నాగరాజు, దారా శ్రీనివాసులు, రావినూతల రమేష్, లింగాబత్తిన మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు: ఇటీవల కందుకూరు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అందించిన చెక్కులు బౌన్స్ అయ్యాయంటూ వైసీపీ సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను కందుకూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటన వల్ల ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోతే, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి, మతుల కుటుంబాలకు 15 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఎంతసేపటికి ఫేక్ ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తూ నీచంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతలు చేస్తున్న శవ రాజకీయాలు చూసి, ప్రజలు ఛీకొడుతున్నారని, ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

పోర్టుకు ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: అదాని కష్ణపట్నం పోర్టుకు గ్రీన్ టెక్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈ హెచ్ ఎస్ 2023 అవార్డును గెలుచుకుంది. గోవాలో శుక్రవారం నిర్వహించిన గ్రీన్ టెక్ ఫౌండేషన్ సదస్సులో అవార్డును అదాని కష్ణపట్నం పోర్ట్ ఎన్విరాన్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.జ్యోతి, ఈ హెచ్ ఎస్ అసోసియేట్ జనరల్ మేనేజర్ జి.వేణుగోపాల్ రెడ్డి, ఈ అవార్డును అందుకున్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, భద్రత, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని గ్రీన్ టెక్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈ హెచ్ ఎస్ అవార్డును ఈ ఏడాది కష్ణపట్నం పోర్టును ఎంపిక చేశారు.



అవార్డు అందుకుంటున్న దృశ్యం

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: బడి బాగు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన నాడు-నేడు ప్రోగ్రామ్‌ను కేంద్రం డిజైన్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు దేశవ్యాప్తంగా 14,500 పాఠశా లలను ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద అభివృద్ధి కోసం కేంద్రం శ్రీకారం చుట్టింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు రూప, ఉపాధ్యాయులు రమణ, ప్రసాద్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు:

నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా రాబోవు ఉగాది పండుగ నాటికి జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు గహ నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జెడ్‌పి సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గహ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు ఉగాది నాటికి 16 వేల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందించాలని లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటికి 5113 ఇళ్లు పూర్తయ్యా యన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్, కమిషనర్ హరిత, సెబ్ ఎ ఎస్ పి శ్రీలక్ష్మి, హౌసింగ్ పీడీ వెంకట దాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు 1 సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలు, కిశోరబాలికలకు చైల్డ్ సెక్స్‌రేషియో, బాల్య వివాహాలు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని అంగన్‌వాడీ ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ సుప్రజ, మహిళా పోలీస్ పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న వివక్షతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. అందులో భాగంగా 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు అంగన్‌వాడీ పాఠశాలలో గ్రామసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్, మహిళ పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూల్‌టీచర్స్, మహిళలు, కిశోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక బోర్డు స్కూల్లో శుక్రవారం ఎంఇఒ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో బాలికల హక్కుల కోసం రాజ్యాంగంలో అనేక చట్టాలు పొందుపరిచినట్లు తెలిపారు. ఆడ, మగ అనే వివక్షతను సృష్టి పరిక తల్లిదండ్రులు ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. నేటి సమాజంలో అన్ని రంగాలలో బాలికలు ముందంజలో ఉన్నారన్నారు.

ప్రజాశక్తి-కొవూరు : జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని కోవూరులోని బాలికోన్నత పాఠశాల ఆవరణంలో ఎంఇఒ రఫీ మండల స్థాయిలో విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాలు బాలికలను కాపాడుకుందాం అనే అంశాలకు సంబంధించి వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం నరసింహమూర్తి పర్యవేక్షించారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వలంటీర్ వ్యవస్థ ఒక్క రాష్ట్రానికే కాకుండా దేశానికే ఆదర్శంగా ఉందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే మేకపాటి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనాడు దినపత్రికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వలంటీర్ వ్యవస్థపై విషపు రాతలు రాస్తోందన్నారు. వలంటీర్ వ్యవస్థ వల్ల రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు చేరుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఇందోర్ వెంకటరమణారెడ్డి, షేక్ అబ్దుల్‌కలాం, లెక్కల జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లింక్‌లపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఎస్‌బిఐ యోనో యాప్ ద్వారా వచ్చే లింక్‌లపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివశంకర్‌రావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్లు ఈ మధ్య కాలంలో వాట్సాప్, ఈ మెయిల్‌కు సంబంధించి పాన్‌కార్డు, ఆధార్‌కార్డుకు సంబంధించి లింక్‌లు పంపుతున్నారన్నారు. అది చూసిన వెంటనే ఎవరు కూడా ఆ లింక్‌పై క్లిక్ చేయవద్దని తెలిపారు. 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని నల్లభోతుల వారి కాలనీలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ బాల మహేందర్ నాయక్ తన సిబ్బందితో కలిసి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులను, రూ.19270 నగదును రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పేకాట, కోడిపందాలు వంటి జోలికలు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ చంద్ర, హోంగార్డు చంద్ర పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-జలదంకి : బాట వివాదంలో ప్రాణాలు కోల్పోయిన పోతల రమణయ్య కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.10వేలు అందజేశారు. మృతుని భార్య శేషమ్మ అనారోగ్యం పాలై కదలలేని పరిస్థితిని చూసిన ఆయన చలించి పోయారు. విజయమూరులోని తమ ట్రస్ట్ ఆఫీసు వద్దకు రావాల ని ఆ కుటుంబానికి సూచించారు. పక్షవాతంతో బాధపడుతున్న పూతల దొరసానమ్మకు ప్రమాదవశాత్తు కిందపడి చెయ్యి విరిగిన పోతల లక్ష్మమ్మకు కూడా ఆర్థికసాయాన్ని అందించారు.

మార్చి 2 నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్చి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగుతాయని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అధికారుల సమన్వయ కమిటీ సమావేశం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కావలి డి.ఎస్.పి. వెంకట రమణ, తహశీల్దార్ ఎ.లక్ష్మి నారాయణ, ఎస్ఐ చిన్న బలరామయ్య, చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఇఒ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం మద్దూరు పాడులోని అడవి రాజుపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, కొండా వెంకట్రావు, కొమరా వెంకటేశ్వర్లు, పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, రాధమ్మ, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, చిట్టబత్తిన మాల్యాద్రి, హరీష్, గొట్టిపాటి రాము, వెంకటేశ్వర్లు, సీనయ్య, పులి సురేష్, కొండ శ్రీనివాసులు, కొండ మనోహర్, శ్రీను, బ్రహ్మయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎస్ఐబి సిఐ ఎం.బాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేటలోని జవికె చిన్నయ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో వెళ్లాలన్నారు. కార్యక్రమంలో విద్యాలయ ప్రధానోపాధ్యాయులు అజితీరాగూర్, పాఠశాల సిబ్బంది, సెబ్ అధికారులు మస్తాన్, రాకేష్, పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఏనుగులబావి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్ది పోయిన వీరయ్య, విశ్వనాథరావుపేట ఎంపిటిసి ఎకె సుందర్‌రాజ్, సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో 5వ సచివాలయంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శు క్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, మండల కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, చీరల ప్రసాద్, అల్లాభక్షు, విల్సన్, ప్రవల్లిక, తహశీల్దార్ పద్మజ, సిఐ రామారావు, ఎస్ఐ వీరప్రతాప్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

